క్లుప్తంగా

ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం



శిబిరంలో సేవలందిస్తున్న డాక్టర్ సీతల్‌వర్మ

కొత్తవలస: ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళపాలెం గ్రామంలో కొత్తవలస పీహెచ్‌సీ వైద్యాధికారి సీతల్ వర్మ ఆధ్వర్యంలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యులు సీతల్‌వర్మతో పాటు గైనకాలజిస్టు పి.వరలక్ష్మి, ఆప్తాలమిక్ జ్యోతిప్రియ శిబిరంలో 365 మందికి సేవలందించారు. ఇద్దరిని నేత్ర శస్త్రచికిత్సలకు ఎంపిక చేసి విశాఖపట్నం శంకర్‌ఫౌండేషన్ ఆస్పత్రికి రిఫర్ చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. పీహెచ్‌సీ సిబ్బంది ఓ.నర్సింహరావు, రమణమ్మ, బేబిరాణి, సూరి దేముడు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఈఆర్‌ఓకు బీఫారం అందజేత



ఈఆర్‌ఓకు బీఫారం అందజేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి అప్పలనరసయ్య

గజపతినగరం: నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసిన బొత్స అప్పలనరసయ్య పార్టీ బీఫారంను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్(ఈఆర్‌ఓ) ఎం.వి.సూర్యకళకు మంగళవారం అందజేశారు. ఎమ్మెల్యే అప్పలనరసయ్య వెంట ఎమ్మెల్సీ డాక్టర్ పి.వి.వి.సూర్యనారాయణరాజు(సురేష్‌బాబు), నాయకులు నారాయణమూర్తి రాజు ఉన్నారు.

పాఠశాలల సందర్శన

వేపాడ: మండలంలోని నీలకంఠరాజపురం, పెదగుడిపాల ప్రాథమిక పాఠశాలలను ఎంఈఓ–2 బాలభాస్కరరావు మంగళవారం సందర్శించారు. విద్యార్థుల వర్క్‌బుక్స్ పరిశీలించి వారితో ఇంగ్లిష్, తెలుగు పదాలను చదివించి, రాయించారు. వేసవి సెలవుల్లో ఎండల్లో తిరగకుండా ఇంటివద్ద ఉంటూ చదువుకోవాలని సూచించారు. ఆయన వెంట సీఆర్పీలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

అనాథకు అంత్యక్రియలు



అనాథ శవానికి అంత్యక్రియలు చేస్తున్న పంచాయతీ సిబ్బంది

కొత్తవలస: స్థానిక సంతమార్కెట్‌లో మృతి చెందిన అనాథకు కొత్తవలస మేజర్ పంచాయతీ సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి సహకారంతో శానిటరీ మేస్త్రి ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళ వారం అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడు కొద్దికాలంగా కొత్తవలస సెంటర్‌లో భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. సోమవారం ఆరోగ్యం బాగోక కోటపాడు రోడ్డులో ఒక షాపు వద్ద అపస్మారక స్థితికి చేరుకోవడంతో వైద్యం చేయించి సంత మార్కెట్‌లోని ఓషెడ్‌లో పడుకోబెట్టామని, మంగళవారం మృతి చెందాడని శానిటరీ మేస్త్రి ప్రసాద్ చెప్పారు.ఈ మేరకు పోలీస్‌లకు సమాచారం అందించగా వారి సమక్షంలో శవపంచనామా చేసి అంత్యక్రియలు నిర్వహించారు.

సంక్షేమం,అభివృద్ధి చూసి ఓటెయ్యండి



కళ్లేపల్లిలో ఇంటింట ప్రచారం చేస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు, తదితరులు

లక్కవరపుకోట: సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ ఐదేళ్లలో పాలనలో చేసిన సంక్షేమం, అభివృద్ధిని గుర్తించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎస్.కోట ఎమ్మె ల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు,విశాఖపట్నం ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు ప్రజలను కోరారు. మండంలోని కళ్లేపల్లి గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించి ఓటు అభ్యర్థించారు. సర్పంచ్ గోకేడ ముసలినాయుడు,పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షుడు తూర్పాటి అప్పలరాజు, నాయకులు జెక్కాన సింహాద్రప్పడు పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటించండి

కొత్తవలస: ఎండల తీవ్రత వల్ల వడదెబ్బకు గురికాకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని వియ్యంపేట పీహెచ్‌సీ సిబ్బంది సూచించారు. ఉత్తరాపల్లి,రామలింగాపురం గ్రామాల్లో ఉపాధిహామీ వేతనదారులు, ప్రజలకు మంగళవారం అవగాహన కల్పించారు. సిబ్బంది ఈశ్వరరావు,సత్యారావు వడదెబ్బ లక్షణాలను వివరించారు.ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 వరకు బయట తిరగవద్దని చెప్పారు. అత్యవసర పరిస్థితిలో బయటకు వెళ్లేవారు కాటన్ దుస్తులు,చెప్పులు,టోపీ, కళ్లద్దాలు ధరించాలని, తాగునీరు తీసుకెళ్లాలని సూచించారు.

సంక్షేమ రథం.. ప్రగతి పథం



రైతుభరోసా కేంద్రం

పథకాల రూపంలో ప్రజలకు ప్రత్యక్ష నగదు బదిలీ విధానంలో చేకూరిన లబ్ధి		
పథకం	లబ్ధిదారులు	నగదు వివరాలు
జగనన్న అమ్మ ఒడి	270	రూ.1,27,85,822
విద్యాదీవెన	195	రూ.42,23,799
వసతి దీవెన	134	రూ.24,92,257
రైతుభరోసా	333	రూ.1,56,40,000
సున్నావడ్డీ పంట రుణాలు	37	రూ.57,918
పింఛన్ కానుక	420	రూ.4,18,66,750
చేయూత	223	రూ.1,11,00,000
ఆసరా	414	రూ.89,84,926
సున్నావడ్డీ	546	రూ. 8,44,217
ఈబీసీ నేస్తం	12	రూ.3,15,000
ఆరోగ్యశ్రీ	121	రూ.38,91,715
ఆరోగ్య ఆసరా	77	రూ.4,50,100
హౌసింగ్	66	రూ.78,50,406
మత్స్యకార భరోసా	14	రూ.11,850
వైఎస్సార్ బీమా	6	రూ.11,95,000
వాహనమిత్ర	19	రూ.5,20,000
చేదోడు	31	రూ.7,90,000
రైస్ కార్డుదారులకు కోవిడ్ సహాయం	650	రూ.6,50,000
జగనన్న తోడు (వడ్డీ)	38	రూ.20,506



మధుపాడ గ్రామ సచివాలయ భవనం




గ్రామ మెయిన్ రోడ్డు నుంచి బీసీ కాలనీ రోడ్డుకు మధ్యలో నిర్మించిన కల్వర్టు

- మధుపాడ గ్రామంలో రూ.1.30 కోట్లతో అభివృద్ధి పనులు
- పథకాల రూపంలో ప్రజలకు డీబీటీ(ప్రత్యక్ష నగదు బదిలీ) విధానంలో చేకూరిన లబ్ధి రూ.11.38 కోట్లు
- నాన్ డీబీటీ విధానంలో వివిధ పథకాల ద్వారా ప్రజలపై ప్రభుత్వం చేసిన ఖర్చు రూ.3.81 కోట్లు



బ్రాహ్మణ వీధిలో నిర్మించిన సిమెంట్ రోడ్డు



కూరాకుల వీధిలో వేసిన సిమెంట్ రోడ్డు



మొండి వీధిలో నిర్మించిన సిమెంట్ రోడ్డు



నాడు-నేడులో భాగంగా కల్పించిన సదుపాయాలతో కార్పొరేట్ స్కూల్‌కు ధీటుగా దర్శనమిస్తున్న ఎస్సీ కాలనీ ప్రాథమికశాల తరగతి గది



ఎస్సీ కాలనీ పాఠశాలలో నిర్మించిన డైనింగ్ హాల్‌లో భోజనాలు చేస్తున్న విద్యార్థులు



గ్రామంలో నిర్మించిన సీసీ కాలువ

గజపతినగరం: మండలంలోని మదుపాడ గ్రామం ప్రగతిపథంలో పయనిస్తోంది. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామంలో మౌలికసదుపాయాలు మెరుగు పడడంతో పాటు గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలు చేరువయ్యాయని గ్రామస్తులు చెబుతున్నారు. ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వివ రించారు. ఈఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో గ్రామంలో కూరాకుల వీధి, బ్రాహ్మణ వీధి, మొండివీధులతో పాటు బీసీ, ఎస్సీ కాలనీల్లో సుమారు రూ.44 లక్షలతో సిమెంట్ రోడ్లు, కాలువలు, ఖానాలు నిర్మించారు. మనబడి నాడు–నేడుతో భాగంగా గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో రూ.13 లక్షలు, పాత ఊరులోని రెగ్యులర్ ప్రాథ మిక పాఠశాలలో రూ.13 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు చేయడంతో పాటు పాఠశాలల్లో అవసరమైన వసతులు కల్పించారు. రూ.40లక్షలతో గ్రామంలో సచివాల య భవనం, రూ.20లక్షలతో రైతు భరోసా కేంద్రం భవనం నిర్మించారు. గతంలో చిన్న వర్షం కురిసినా గ్రామంలో నుంచి నీరు బయటకు వెళ్లలేని పరిస్థితి ఉండేది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిర్మించిన డ్రైనేజీలు వల్ల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. పథకాల రూపంలో గ్రామ ప్రజల ఖాతాల్లో డీబీటీ (ప్రత్యక్ష నగదు బదిలీ) విధానంలో రూ.11,38,2,989 జమయ్యాయి. నాన్ డీబీటీ విధానంలో వివిధ పథకాల రూపంలో గ్రామ ప్రజల కోసం ప్రభుత్వం రూ. 3,81,7,576 ఖర్చు చేసింది.

ఉత్సాహంగా 'మేమంతా సిద్ధం' సభకు..



దత్తిరాజేరు: పెదమానాపురం నుంచి బస్సులో వెళ్తున్న మహిళలు



జామి: జామిలో సిద్ధం సభకు వెళుతున్న జామి నేతలతో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



శృంగవరపుకోట: సభకు వెళ్తున్న వేపాడ నాయకులు,కార్యకర్తలు



గుర్ల: సిద్ధం సభకు వెళ్తున్న నాగళ్లవలసకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు



గుర్ల: చెల్లూరు సభకు బయలుదేరిన ఆనందపురం గ్రామస్తులు



శృంగవరపుకోట: బస్సులో వెళ్తున్న పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు



జామి:భీమసింగి నుండి సిద్ధం సభకు తరలివెలుతున్న నేతలు



బొండపల్లి: ఎం.కొత్తవలస నుంచి సభకు తరలివెళుతున్న నాయకులు,కార్యకర్తలు

గుర్ల: జిల్లా కేంద్ర సమీపంలోని చెల్లూరులో మంగళవారం జరిగిన మేమంతా సిద్ధం బస్సుయాత్రకు మండలానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు. మండలంలోని 42 పంచాయతీల నుంచి సుమారు 2,500 మంది వెళ్లి, ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి మద్దతు తెలిపారు.

బొండపల్లి: మండలం నుంచి 90 బస్సుల్లో 5వేల మంది వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు మేమంతా సిద్ధం సభకు తరలి వెళ్లారు.

జామి: మండలంలోని భీమసింగి,జె.డి.వలస, కుమరాం,లొట్లపల్లి, ఆర్.బి.పురం, ఎం.కె.వలస, జాగరం తదితర గ్రామాల నుంచి మేమంతా సిద్ధం సభకు వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలివెళ్లారు. సభకు వెళ్లిన బస్సులను జామిలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ప్రారంభించారు.

శృంగవరపుకోట: జిల్లా కేంద్రానికి సమీపంలోని చెల్లూరులో నిర్వహించిన మేమంతా సిద్ధం సభకు ఎస్.కోట నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాల నుంచి పలువురు నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు నేతృత్వంలో తరలి వెళ్లారు. ఐదు మండలాలకు చెందిన వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారు వెళ్లారు.

దత్తిరాజేరు: మేమంతా సిద్ధం సభకు మండల వ్యాప్తంగా 89 బస్సుల్లో నాయకులు, కార్యకర్తలు మంగళవారం తరలి వెళ్లారు.

ప్రపంచ పుస్తక దినోత్సవం

శృంగవరపుకోట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ప్రపంచ పుస్తక, కాపీ రై ట్స్ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. అతిథిగా హాజరైన వైస్ ప్రిన్సిపాల్ కె.వాసు దేవరావు పుస్తకపఠనం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కామర్స్ విభాగాధిపతి డాక్టర్ జి.ఈరన్న, అధ్యాప కులు డాక్టర్ సుధీర్, జి.సురేష్, డి.లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం



లక్కవరపుకోట: ఎల్.కోట ఉన్నత పాఠశాలలో విద్యార్థులను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు



గజపతినగరం: మండల టాపర్ తపస్విని, తండ్రి అప్పారావును సన్మానిస్తున్న ఎంఈఓలు,ఉపాధ్యాయులు



మెరకముడిదాం: మండల టాపర్‌గా నిలిచిన మోడల్ స్కూల్ విద్యార్థిని సరస్వతిని సత్కరిస్తున్న విశ్వేశ్వరరావు, తదితరులు

లక్కవరపుకోట: పదోతరగతి ఫలితాల్లో 586 మార్కులతో మండల టాపర్‌గా నిలిచిన ఎల్.కోట ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని జామి చిత్ర హాసినితో పాటు 500 మార్కులుపైబడి సాధించిన మరో 9 మంది విద్యార్థులను ఆ పాఠశాలలో హెచ్ఎం వేణు గోపాల్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మంగళవారం సన్మానించారు. పాఠశాల నుంచి 65 మంది పరీక్షలకు హాజరు కాగా 60 మంది ఉతీర్ణత సాధిం చారని హెచ్ఎం తెలిపారు.

ఉన్నత భవిష్యత్‌కు పునాది

మెరకముడిదాం: పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారు ఉన్నత చదువులు, భవిష్యత్‌కు పునాదులు వేసుకున్నట్లేనని మాజీ జెడ్పీటీసీ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కోట్ల విశ్వేశ్వరరావు అన్నారు. గర్భాం మోడల్ స్కూల్‌లో చదువుకున్న చినబంటుపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని గుడివాడ సరస్వతి పదోతరగతి ఫలితాల్లో 589 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. విద్యార్థినిని గ్రామంలో మంగళవారం ఆయన సత్కరించి, రూ.3వేల నగదు బహుమతి అందజేశారు.స్థానిక పెద్దలు, యువత పాల్గొన్నారు.

కవలలకు సత్కారం



గజపతినగరం: ఉత్తమ ప్రతిభ కనబరిచిన కవలలను సన్మానిస్తున్న పద్మశాలీల సంఘం నాయకుడు రమణమూర్తి

గజపతినగరం: పదోతరగతి ఫలితాల్లో మండలంలోని పురిటిపెంట న్యూకాలనీకి చెందిన కవలలు మారోతు నిహాల్ 593 మార్కులు, మారోతు నిహార్ 555 మార్కులు సాధించారు. విద్యార్థులను వారి నివాసంలో గజపతినగరం పద్మశాలీల సంఘం నాయకుడు పంపాన రమణమూర్తి మంగళవారం సత్కరించారు. విద్యార్థుల తండ్రి సాంబమూర్తిని అభినందించారు. వీరు విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు పాఠశాలల చదువుకున్నారు.

మరుపల్లి మోడల్ స్కూల్‌లో..

గజపతినగరం: పదోతరగతి ఫలితాల్లో 588 మార్కులతో మండల టాపర్‌గా నిలిచిన మరుపల్లి మోడల్ స్కూల్ విద్యార్థిని ఇమంది తపస్వినితో పాటు కొత్తబగ్గాం పాఠశాల ఉపాధ్యాయు డిగా పనిచేస్తున్న ఆయన తండ్రి ఇమంది అప్పారావును మండల విద్యాశాఖ తరఫున స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో మంగళవారం సన్మానించారు. ఎంఈఓలు విమలమ్మ,సాయిచక్రధర్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగన్ మోహన్‌రెడ్డికి అండగా నిలవండి..



ఇంటింటి ప్రచారం చేస్తున్న జిల్లా కార్యదర్శి వలిరెడ్డి,పార్టీ శ్రేణులు

చీపురుపల్లి రూరల్: సంక్షేమ పాలన అందించిన జగన్ మోహన్‌రెడ్డికి ప్రజలందరూ అండగా నిలవాలని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసులనాయుడు అన్నారు. చీపురుపల్లి పట్టణంలోని కొత్త గవిడివీధిలో వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి మంగళవారం ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో జగన్ మోహన్‌రెడ్డి అన్ని వర్గాలకు అండగా నిలిచి ఆదుకున్నారన్నారు. అటువంటి వ్యక్తిని ఆదరించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని చెప్పారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా బొత్స సత్యనారాయణను, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అంబటి లోకేష్, తమ్మిన శేఖర్, గవిడి సురేష్, తిరుపతి, గోపి, రమణ, బొంతు తిరుపతి, సుధాకర్, సురేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

నేత్రవైద్య శిబిరం రేపు

జామి: మండలంలోని బలరాంపురం గ్రామంలో గురువారం ఉచితనేత్ర వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు భార్గవ్ హెల్ప్ లైన్ వ్యవస్థాపకుడు కె.వి.రమణ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. భార్గవ్ హెల్ప్ లైన్ ఆధ్వర్యంలో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలవరకు నిర్వహించే ఈ శిబిరంలో విజయనగరం వెంకటరామ ఆస్పత్రి సిబ్బంది సేవలందిస్తారని పేర్కొన్నారు. నేత్రసమస్యలు ఉన్న వారు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

టీడీపీ కార్యకర్తలకే మళ్లీ కండువాలు..



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చీపురుపల్లి రూరల్ (గరివిడి): టీడీపీ కార్యకర్తలకే ఆ పార్టీ కండువాలు వేసి టీడీపీలో చేరికలంటూ ప్రచారం చేసుకునే దయనీయ పరిస్థితిలో టీడీపీ ఉందని ఎంపీపీ విజయలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు ఎద్దేవా చేశారు. గరివిడిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పీఏసీఎస్ అధ్యక్షుడు ఎలకల అప్పలనాయుడు, లెంక శ్రీరాములు, ఎడ్ల అప్పారావులతో కలిసి మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి, విశ్వేశ్వరరావు మాట్లాడుతూ, కె.పాలవలసలో గతంలో టీడీపీ సహకారంతో సర్పంచ్‌గా గెలిచిన వ్యక్తికే మళ్లీ కండువా వేసి చేరికలంటూ టీడీపీ నాయకులు ప్పుడు ప్రచారాలు చేసుకుంటున్నారన్నారు. అలాగే పలు గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులకే మళ్లీ కండువాలు వేశారని తెలిపారు. చీపురుపల్లి నియోజకవర్గాన్ని మంత్రి బొత్స సత్యనారాయణ ఎంతో అభివృద్ధి చేశారని, ఆయన్ను ఎదుర్కోవడం ఎవ్వరి తరమూ కాదని స్పష్టం చేశారు.

వైఎస్సార్‌సీపీతోనే నాయీ బ్రాహ్మణుల సంక్షేమం

- వైఎస్సార్‌సీపీలోకి వంద నాయీబ్రాహ్మణ కుటుంబాల చేరిక



పార్టీలో చేరిన నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులతో ఎమ్మెల్యే అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ సురేష్‌బాబు

బొండపల్లి/దత్తిరాజేరు: నాయీ బ్రాహ్మణుల అభ్యున్నతికి సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈఐదేళ్లు కృషి చేశారని, వైఎస్సార్‌సీపీ తోనే నాయీ బ్రాహ్మణుల సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు అన్నారు. గజపతినగరం నియోజకవర్గంలోని బొండపల్లి, గంట్యాడ, గజపతినగరం మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు వంద నాయీబ్రాహ్మణ కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో మంగళవారం చేరాయి. విజయనగరంలోని ఎమ్మెల్యే అప్పలనరసయ్య క్యాంపు ఆఫీస్‌లో నాయీబ్రాహ్మణుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తొటపల్లి బుజ్జిబాబు,ప్రధాన కార్యదర్శి ఆతవ సన్యాసిరావు ఆధ్వర్యంలో సంఘ నాయకులకు ఎమ్మెల్యే అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ సురేష్ బాబు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. బొండపల్లి మండలం నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పాట్నూరు దేవుడు అప్పారావు, కార్యదర్శి తోటపల్లి పాపారావు,వైస్ ప్రెసిడెంట్ చీపురుపల్లి రామరావు, మండల నాయకులు కొండేటి సూర్యనారాయణ, తోటపల్లి రమణ, గంట్యాడ మండల సంఘం అధ్యక్షుడు పట్నాల ఆదిబాబు, కార్యదర్శి పట్నాల శ్రీనుబాబు, సంఘం యూత్ అధ్యక్షుడు బెల్లాపు చైతన్య, సహాయ కార్యదర్శి శీర్లాపు రాంబాబు, వైస్ ప్రెసిడెంట్ కింతాడ రాము, సంఘ నాయకుడు శీల సురేష్ కుమార్, గజపతినగరం మండల సంఘం వైస్ ప్రెసిడెంట్ ఆతవ రమణ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంగ్లభాషా దినోత్సవం

లక్కవరపుకోట : మండలంలోని కొట్యాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్ టీచర్లు ఉమామహేశ్వరరావు,గుమ్మడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆంగ్ల భాషా దినోత్సవం మంగళవా రం ఘనంగా నిర్వహించారు. ప్రపంచ ప్రఖ్యాత ఆంగ్ల కవి, నాటక రచయిత విలియం షేక్ స్పియర్ జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆంగ్ల సాహిత్యానికి షేక్ స్పియర్ చేసిన సేవలను ఉపాధ్యాయులు కొనియాడారు. విద్యార్థులకు పోయమ్స్,సంభాషణలు, స్టోరీ టెల్లింగ్, జీవిత కథలు, ఆంగ్లవ్యాకరణం,క్విజ్ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆంగ్ల భాషపై పట్టుసాధిస్తే జీవితంలో ఉన్నత స్థానంలో స్థిరపడే అవకాశం ఉంటుందని అన్నారు. హెచ్ఎం పద్మావతి తదితరులు పాల్గొన్నారు.